W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

వరంగల్

29-3-2026





04

## తెలంగాణ ప్రజలకు చల్లని కబురు

తెలంగాణ ప్రజలకు హైదరాబాద్ వాతావరణశాఖ చల్లని కబురు చెప్పింది. రాష్ట్రంలో నేటి నుంచి మూడ్రోజుల పాటు వర్షాలు కురుస్తాయని చెప్పింది. బంగాళాఖా తంలో ఏర్పడిన ఉపరితల ద్రోణి ప్రభావంతో రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. 28 నుంచి మార్చి 30 వరకు తెలంగాణ వ్యాప్తంగా పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.



## వరంగల్ పోలీస్ రేంజ్ కార్యాలయ భవనాన్ని ప్రారంభించిన సీపీ

నూతనంగా ఏర్పాటు చేసిన వరంగల్ పోలీస్ రేంజ్ పరిపాలన కార్యాలయ భవనాన్ని శనివారం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ప్రారంభిం చారు. హనుమకొండ సర్క్యూట్ గెస్ట్ హౌస్ రోడ్లో ఏర్పాటు చేసిన నూతన వరంగల్ పోలీస్ రెంజ్ కార్యాలయంలో వరంగల్ రెంజ్ పోలీస్ అధికా రులకు సంబంధించిన శాఖ పరమైన పరిపాలన కార్యకలాపాలు ఈ భవనం నుండి కొనసాగనున్నాయి.

06



# దేశ సేవకే అంకితమైన పార్టీ

# బిజెపి పార్టీ

### కార్పొరేషన్ ఎన్నికల్లో కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలి

పార్టీ బలానికి మూలం కార్యకర్తలే

విజయం సాధించాలంటే అంకిత భావంతో పని చేయాలి

బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు

భారతీయ జనతా పార్టీ పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్- 2026 కార్యక్రమం లో భాగంగా కాశిబుగ్గ మండల కార్యశాల నిర్వహించబడింది. ఈ కార్యక్ర మంలో బిజెపి రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిం చారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ అనేది కేవలం ఒక రాజకీయ పార్టీ మాత్రమే కాదు, దేశ సేవకు అంకితమైన సంస్థ అని పార్టీ బలానికి మూలం బూత్ స్థాయి కార్యకర్తలే. రానున్న కార్పొరే షన్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్రతి కార్యకర్త తమ బాధ్యతను గుర్తించి కట్టుదిట్టంగా పని చేయాలి.

10



## గ్రామాల అభివృద్ధిలో సర్పంచులు కీలక పాత్ర పోషించాలి

రాష్ట్ర ప్రభుత్వం భూ వివాదాల పరిష్కారం తో పాటు యాజమాన్య హక్కుల నమోదు కోసం చేపట్టిన సమగ్ర భూ రీ సర్వే (నక్ష) కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. శనివారం వర్ధన్నపేట మున్సిపల్ పరిధిలోని భవానీకుంట తండాలో వివిధ శాఖల అధికారుల తో పాటు సర్వే బృందాల సహకారంతో జిల్లా కలెక్టర్ పంట పొలాల్లో నేరుగా పర్యటించారు.

03



02

### భూసేకరణ ప్రక్రియను

## త్వరగా పూర్తి చేయాలి

హనుమకొండ జిల్లాలో చేపట్టిన వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల కోసం భూసేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాలో పెండింగ్‌లో ఉన్న భూసేకరణ ప్రక్రియ, భూభారతి మరియు మీ సేవా దరఖాస్తుల పురోగతిపై ఆర్డీవోలు, తహసీల్దార్లు మరియు ఇతర అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.



# బల్దియా బాత్రూంలో త్రాచు పాము

మహా వరంగల్ బ్యూరో: గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయం లోని బాత్రూంలో అనూహ్యంగా ప్రవేశించిన త్రాచు పామును చూసి సిబ్బంది భయాందో ళనకు గురయ్యారు. వెంటనే మున్సిపాలిటీ ఉద్యోగి అప్రమత్తమై తక్షణమే స్నేక్ క్యాచర్ కు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పాములు పట్టే వ్యక్తి అత్యం త చాకచక్యంగా పామును పట్టుకుని సంచి లోకి దూరించి సురక్షిత ప్రాంతానికి తరలిం చారు. దీంతో కార్యాలయ సిబ్బంది, సందర్శకు లు ఊపిరి పీల్చుకున్నారు. ఈ సందర్భంగా ఆఫీస్ ఉద్యోగి శ్రీకాంత్‌ను సహచరులు అభినందించారు.

# భూసేకరణ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



**హనుమకొండ మహా:** హనుమకొండ జిల్లాలో చేపట్టిన వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల కోసం భూసేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాలో పెండింగ్‌లో ఉన్న భూసేకరణ ప్రక్రియ, భూభారతి మరియు మీ సేవా దరఖాస్తుల పురోగతిపై ఆర్డీవోలు, తహసీల్దార్లు మరియు ఇతర అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాకు సంబంధించిన వివిధ ప్రాజెక్టుల కోసం ఇప్పటివరకు చేపట్టిన భూసేకరణ, ఇంకా చేపట్టాల్సిన భూసేకరణ, పరిహారం చెల్లింపు, భూభారతి దరఖాస్తుల పరిష్కారం, మీ సేవా పెండింగ్ దరఖాస్తుల పురోగతిపై సంబంధిత అధికారులతో సమగ్రంగా చర్చించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూసేకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేసి, వచ్చే శనివారం నాటికి పురోగతి వివరాలను సమర్పించాలని అధికారులను ఆదేశించారు. సాగునీటి కాల్వల కోసం అవసరమైన భూసేకరణలో భాగంగా పెగ్ మార్కింగ్ పనులను సోమవారం నుంచి ప్రారంభించాలని సూచించారు. నగర పరిధిలో మురుగునీటి శుద్ధి కేంద్రాల (ఎస్టీపీ) ఏర్పాటు కోసం అవసరమైన భూములను గుర్తించి సేకరించాలని తెలిపారు. భూసేకరణకు సంబంధించిన ప్రాంతాలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, పూర్తి వివరాలతో నివేదికను వచ్చే శనివారం నాటికి సమర్పించాలని ఆదేశించారు. గతంలో ప్రభుత్వం సేకరించిన భూముల వివరాలను భూభారతిలో నమోదు చేయాలని సూచించారు. ఆర్వోఆర్ మరియు సీనియర్ సిటిజన్ కేసులను ప్రతి వారం పరిశీలించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని హనుమకొండ, పరకాల ఆర్డీవోలకు ఆదేశించారు. భూభారతి, సాదా బైనామా ఫైళ్లను త్వరితగతిన పరిష్కరించాలని పేర్కొన్నారు. మీ సేవ ద్వారా వివిధ సర్టిఫికెట్ల కోసం వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా వెంటనే పరిష్కరించాలని తహసీల్దార్లను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, డీఆర్వో సత్యపాల్ రెడ్డి, ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కన్నం నారాయణ, భూముల కొలతల శాఖ ఏడీ జాదవ్ నూర్ సింగ్, సాగునీటిపారుదల శాఖ ఎస్ఈ సీతారామ్, ఈఈ మంగీలాల్, డీఈ చైతన్య, భూసేకరణ విభాగం సూపరింటెండెంట్ జగత్ సింగ్, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర భూ రీ సర్వే వేగంగా పూర్తి చేయాలి

## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

## నక్ష సర్వే పురోగతిని సమీక్షించిన కలెక్టర్

**మహా వరంగల్ బ్యూరో:** రాష్ట్ర ప్రభుత్వం భూ వివాదాల పరిష్కారం తో పాటు యాజమాన్య హక్కుల నమోదు కోసం చేపట్టిన సమగ్ర భూ రీ సర్వే (నక్ష) కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. శనివారం వర్ధన్నపేట మున్సిపల్ పరిధిలోని భవానీకుంట తండాలో వివిధ శాఖల అధికారుల తో పాటు సర్వే బృందాల సహకారంతో జిల్లా కలెక్టర్ పంట పొలాల్లో నేరుగా పర్యటించారు. ఈ సందర్భంగా సర్వే జరుగుతున్న భూముల సరిహద్దులు, కొలతలు, సంబంధిత రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సమగ్ర భూ సర్వేలో భాగంగా జియో కోఆర్డినేట్లు, డ్రోన్ సర్వే మరియు మ్యాపింగ్ సాంకేతికతలను వినియోగించి భూముల హద్దులను ఖచ్చితత్వంతో, ఎలాంటి పొరపాట్లు లేకుండా సర్వేను పూర్తి చేయాలని సూచించారు. పైలట్ ప్రాజెక్ట్ కింద వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో నక్ష సర్వే చేపట్టి భూముల హద్దులు, మ్యాపింగ్ పనులు కొనసాగుతున్నట్లు తెలిపారు. సర్వేలో పాల్గొంటున్న అధికారులు, సిబ్బంది ఆయా భూములకు సంబంధించిన వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని ఆదేశించారు. అనంతరం వర్ధన్నపేట ఎంపీడీవో కార్యాలయంలో సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో నక్ష సర్వేను సమర్థవంతంగా, వేగవంతంగా పూర్తి చేయడానికి పలు సూచనలు చేశారు. మున్సిపల్ పరిధిలోని 10,240 ఎకరాల వ్యవసాయ భూమిలో 6,379 ఎకరాలకు రీ సర్వే పూర్తి చేసినట్లు తెలిపారు. అలాగే మొత్తం 4,652 ఇండ్లకు గాను సర్వే పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని 158 బ్లాకులలో 102 బ్లాకుల్లో రీ సర్వే పూర్తయినట్లు తెలిపారు. మిగతా బ్లాకుల్లో కొనసాగుతున్న సర్వే పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా భూముల కొలతల శాఖ అధికారి శ్రీనివాసులు, ఆర్డీవో సుమ, తహసిల్దార్ విజయ్ సాగర్, ఎంపీడీవో వెంకటరమణ, మున్సిపల్ కమిషనర్ సుధీర్ కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.





# తెలంగాణ ప్రజలకు చల్లని కబురు

## వచ్చే మూడ్రోజులు వర్షాలు.. జిల్లాలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణశాఖ సూచన

**మహా వరంగల్ బ్యూరో:** తెలంగాణ ప్రజలకు హైదరాబాద్ వాతావరణశాఖ చల్లని కబురు చెప్పింది. రాష్ట్రంలో నేటి నుంచి మూడ్రోజుల పాటు వర్షాలు కురుస్తాయని చెప్పింది. బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ద్రోణి ప్రభావంతో రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. 28 నుంచి మార్చి 30 వరకు తెలంగాణ వ్యాప్తంగా పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపుల తో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఈ మేరకు పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. ఉరుములు, మెరుపులతో పాటు పలు ప్రాంతాల్లో పిడుగులు కూడా పడే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. భారీ వర్షాలకు తోడు గంటకు 30 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని చెప్పారు. జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ఆదిలాబాద్, కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని ఈ జిల్లాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. నగరంలో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుందని చెప్పారు. సాయంత్రం లేదా రాత్రి సమయాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది.



## ఎండలే ఎండలు

ఓ వైపు వర్షాలు కురుస్తున్నా..మరోవైపు భానుడి భగభగలతో ప్రజలు అల్లాడిపోతున్నారు. శుక్రవారం శనివారం ఉమ్మడి జిల్లాలో రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. పలు ప్రాంతాల్లో 39 డిగ్రీల సెల్సియస్ గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వాతావరణశాఖ అధికారులు చెబుతున్నారు. తీవ్ర ఎండలతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. ఉదయం 8 గంటల నుంచి సూర్యుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. మధ్యాహ్నం 12 గంటలు అయితే చాలు నిప్పుల వర్షం కురిసినట్లుగా అనిపిస్తోంది. దీంతో ప్రజలు ఇంటికే పరిమితమై ఏసీలు, కూలర్లను ఆశ్రయిస్తున్నారు. రానున్న రోజుల్లో ఎండల తీవ్రత మరింత ఎక్కువగా ఉంటుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణశాఖ అధికారులు సూచిస్తున్నారు.



05
FOLLOW: @ANNTELUGU
29-3-2026
WWW. EPAPER.MAHAADAILY.COM
వరంగల్
మహా పత్రిక
ANN తెలుగు

# దేశ సేవకే అంకితమైన పార్టీ బిజెపి

## కార్పొరేషన్ ఎన్నికల్లో కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలి.. బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు

**మహా వరంగల్ బ్యూరో:** భారతీయ జనతా పార్టీ పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్- 2026 కార్యక్రమం లో భాగంగా కాశిబుగ్గ మండల కార్యశాల నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ అనేది కేవలం ఒక రాజకీయ పార్టీ మాత్రమే కాదు, దేశ సేవకు అంకితమైన సంస్థ అని పార్టీ బలానికి మూలం బూత్ స్థాయి కార్యకర్తలే. రానున్న కార్పొరేషన్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్రతి కార్యకర్త తమ బాధ్యతను గుర్తించి కట్టుదిట్టంగా పని చేయాలి. ప్రతి బూత్‌లో పార్టీ నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయాలి. ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వారికి అవగాహన కల్పించాలి. మనం చేసే ప్రతి పని ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలి. ఎన్నికల్లో విజయం సాధించాలంటే క్రమశిక్షణ, సమన్వయం మరియు అంకితభావంతో పని చేయడం అత్యంత అవసరం. ప్రతి కార్యకర్త ఒక నాయకుడిగా ముందుకు వచ్చి



పార్టీ విజయానికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ తక్కినపల్లి రాజేశ్వరరావు, రాష్ట్ర అధికార ప్రతినిధి వన్నాల వెంకటరమణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, రత్నం సతీష్ షా, కార్యక్రమ కన్వీనర్ కందిమల్ల మహేష్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బైరి మురళీకృష్ణ, సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, మండల అధ్యక్షులు అపురూపర రజిని నేత,పార్టీ జిల్లా, మండల నాయకులు, పదాధికారుల తో పాటు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





FOLLOW: @ANNTELUGU
29-3-2026
WWW. EPAPER.MAHAADAILY.COM
వరంగల్
మహా పత్రిక
ANN తెలుగు

# వరంగల్ పోలీస్ రేంజ్ కార్యాలయ భవనాన్ని ప్రారంభించిన సీపీ

## శాఖపరమైన సమస్యలపై రెంజ్ అధికారులు తక్షణమే స్పందించాలి

**మహా వరంగల్ బ్యూరో:** నూతనంగా ఏర్పాటు చేసిన వరంగల్ పోలీస్ రేంజ్ పరిపాలన కార్యాలయ భవనాన్ని శనివారం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ప్రారంభించారు. హనుమకొండ సర్క్యూట్ గెస్ట్ హౌస్ రోడ్లో ఏర్పాటు చేసిన నూతన వరంగల్ పోలీస్ రెంజ్ కార్యాలయంలో వరంగల్ రెంజ్ పోలీస్ అధికా రులకు సంబందించిన శాఖ పరమైన పరిపాలన కార్యకలాపాలు ఈ భవనం నుండి కొనసాగను న్నాయి. ఈ నూతన కార్యాలయాన్నా ప్రారంభిం చిన సీపీ కార్యాలయంలో సదుపాయా లను పరిశీలించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ అధికారుల శాఖపరమైన సమస్యల పై రెంజ్ కార్యాలయ అధికారులు, సిబ్బంది తక్షణమే స్పందించాలని, పరిపాలన పనితీరులో పారదర్శకంగా, బాధ్యతాయుతమైన పని తీరు ఉండాలని వరంగల్ సీపీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీసీపీలు దార కవిత, అంకిత్ కుమార్, అదనపు డీసీపీలు సురేష్ కుమార్, శ్రీనివాస్, ప్రభాకర్ రావు, రేంజ్ కార్యాలయం సూపరింటెండెంట్ యుగేందర్, ఏసీపీలు సత్యనారాయణ, నర్సింహా రావు, సురేంద్రతో పాటు ఆర్. ఐలు, ఇన్స్ పెక్టర్లు ఇతర రెంజ్ కార్యాలయ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





# గుర్తు తెలియని వాహనం డీకొని వృద్ధురాలి మృతి



**మహా వరంగల్ బ్యూరో:** హన్మకొండ జిల్లా మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న టేకులగూడెం గ్రామం లోని ఔటర్ రింగ్ రోడ్డు మీద 26 03 2026 రాత్రి సుమారు 7 గంటల సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియనీ వృద్ధురాలు మృతి చెందింది. మడికొండ పోలీస్ వారి కథనం ప్రకారం మృతురాలు వయసు సుమారు 60-65 సంవత్సరాల వయస్సు కలిగి భిక్షం ఎత్తుకునేలా ఉందని మానసిక స్థితి కూడా సరిగ్గా లేనట్టుగా ఉందని తెలిపారు. ఆక్సిడెంట్ జరిగిన వెంటనే స్థానికులు ఆమెను 108 నందు వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. ఆమె అక్కడే చికిత్స పొందుతూ చనిపోయిందని డాక్టర్లు తెలిపారు. వృద్ధురాలు నైటీ ధరించిందని మృతురాలి మరణం పట్ల మడికొండ పోలీస్ వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఎవరైనా ఆమెను గుర్తు పట్టిన ఆమెకు సంబందించిన వివరాలు తెలిస్తే కింది నెంబర్ల లో 8712685009, 8712685248, 8712685123 సంప్రదించవచ్చునని ఇన్స్పెక్టర్ పి కిషన్ తెలిపారు.